## అభివృద్ధే ప్రధాన ఎజెండా..: ప్రభుత్వ విప్



శేరిలింగంపల్లి డివిజన్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వవిప్ గాంధీ

శేరిలింగంపల్లి, అక్టోబర్ 7 : నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నామని ప్రభుత్వవిప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శనివారం గచ్చిబౌలి డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు ఆయన కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయిబాబాతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నానన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మంత్రి కేటీఆర్ చొరవతో కోట్లాది రూపాయలు వెచ్చించి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నమన్నారు. కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

### శేరిలింగంపల్లి డివిజన్‌లో...

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో తారానగర్, పాపిరెడ్డి కాలనీల్లో రూ. 50 లక్షలతో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులకు, శిల్పావ్యాలీ కాలనీలో రూ. 1.90 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులకు ఆయన స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మారబోయిన రాజుయాదవ్, పలువురు కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## వీనుల విందుగా అన్నమయ్య సంకీర్తనలు



మాదాపూర్‌లోని అన్నమాచార్య భావనా వాహినిలో శనివారం నిర్వహించిన శ్రీ వేంకటేశ్వరస్వామి సంకీర్తనలు సందర్శకులను విశేషంగా అలరించారు. పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు ఆధ్వర్యంలో కళాకారులు, అన్నమాచార్య భావనా వాహిని విద్యార్థులతో కలిసి అన్నమయ్య సంకీర్తనలు ఆలపించారు. రవితేజ, జాహ్నవి, నందితలు కలిసి సితార వాయిద్యంతో మెప్పించారు. సంస్థ అధ్యక్షురాలు, పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు కళాకారులకు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. **–మాదాపూర్, అక్టోబర్ 7**

# ఆడపడుచులకు అండగా తెలంగాణ సర్కారు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- శేరిలింగంపల్లిలో బతుకమ్మ చీరల పంపిణీ ప్రారంభం



చందానగర్ పీజేఆర్ స్టేడియంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ మంజులారెడ్డి



హఫీజ్‌పేట్‌లో మహిళలకు చీరలను అందజేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు వి. పూజితగౌడ్, వి. జగదీశ్వర్‌గౌడ్

కొండాపూర్/ మాదాపూర్/శేరిలింగంపల్లి/ మియాపూర్, అక్టోబర్ 7 : తెలంగాణ ఆడబిడ్డలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలుస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. బతుకమ్మ పండు గను పురస్కరించుకుని మహిళలకు శనివారం చందానగర్ పీజేఆర్ స్టేడియంలో ఎమ్మెల్యే బతుకమ్మ చీరలను పంపిణీ చేసి మాట్లాడారు. మహిళలంతా సంతోషంగా బతుకమ్మ పండుగ జరుపుకునేలా సీఎం కేసీఆర్ చీరలను పంపిణీ చేస్తున్నారన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, వితంతు ఫింఛన్లను అందజేస్తూ మహిళల సంక్షేమంపై ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజులారఘునాథరెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, నాయకులు జనార్దన్‌రెడ్డి, గురుచరణ్ దూబే, తదితరులు పాల్గొన్నారు.

### పెద్దన్నలా ఆడపడుచులకు బతుకమ్మ సారె..

రాష్ట్రంలోని ఆడపడుచులకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దన్నలా ఉంటూ బతుకమ్మ సారెలను అందిస్తున్నారని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ అన్నారు. శనివారం ఆయన డివిజన్ పరిధిలోని పలు చోట్ల బతుకమ్మ చీరలను పంపిణీ చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలకు తోబుట్టువులా ఉండి వారి ఇండ్లలో సంతోషాన్ని నింపుతున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దీపక్, రూపారెడ్డి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

### శేరిలింగంపల్లిలో...

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శనివారం గోపినగర్, రాజీవ్ గృహకల్ప, తారానగర్ తదితర కాలనీల్లో ఆయన బతుకమ్మ చీరలను మహిళలకు అందజేసి మాట్లాడారు. మహిళల సంక్షుమానికి సీఎం కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళ నాయకురాళ్లు శ్రీకళ, కవితా, చంద్రకళ, భాగ్యలక్ష్మి, సుధారాణి, కుమారీ, కళ్యాణీ తదితరులు పాల్గొన్నారు.

### మాదాపూర్ డివిజన్‌లో...

రాష్ట్ర ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరలను శనివారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఇజ్జత్‌నగర్ కాలనీలో ఎమ్మెల్యే, విప్ అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ వి. జగదీశ్వర్‌గౌడ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

### హఫీజ్‌పేట డివిజన్‌లో...

హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్‌పేట్‌లో శనివారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మహిళలకు కార్పొరేటర్ వి. పూజిత గౌడ్, మాదాపూర్ కార్పొరేటర్ వి. జగదీశ్వర్‌గౌడ్‌తో కలిసి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.

### మియాపూర్, వివేకానందనగర్ డివిజన్లలో

మియాపూర్, వివేకానందనగర్ డివిజన్లలో ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ మహిళలకు శనివారం కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, మాధవరం రోజాదేవితో కలిసి బతుకమ్మ చీరలను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి డివిజన్‌లో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్



ప్రేమ్‌నగర్‌లో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ హమీద్ పటేల్






# కమ్యూనిటీ హాళ్లను త్వరగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే



కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ వి. జగదీశ్వర్ గౌడ్



కొండాపూర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ గాంధీ, కార్పొరేటర్ హమీద్ పటేల్

మాదాపూర్/కొండాపూర్, అక్టోబర్ 7: కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ అధికారులకు సూచించారు. మాదాపూర్ డివిజన్ ఆదిత్యానగర్, ఇజ్జత్‌నగర్, మాదాపూర్, మెగాహిల్స్ కాలనీల్లో సీడీపీ, ఎస్‌డీ, ప్రత్యేక నిధులు కలిపి రూ. 1.10 కోట్లతో చేపట్ట నున్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులకు, మాదాపూర్‌లోని పలు కాలనీల్లో రూ. 82 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీల్లో కమ్యూనిటీ హాళ్లు అందుబాటులో ఉంటే చిన్న ఫంక్షన్‌లు, జన్మదిన వేడుకలు, సమావేశాలు జరుపుకునేందుకు వీలుగా ఉంటుందన్నారు. ఆదిత్యానగర్‌లోని ఈద్గా ప్రహరీ నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు.

అదేవిధంగా డివిజన్ పరిధిలోని ప్రకాశ్‌నగర్‌కాలనీలో రూ. 6 లక్షలతో చేపట్టనున్న మ్యాన్‌హోల్స్ పునరుద్ధరణ పనులకు ఎమ్మెల్యే కార్పొరేటర్ జగదీ శ్వర్ గౌడ్, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.

### చందానగర్‌లో రూ. 3.06 కోట్లతో అభివృద్ధి పనులు

శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని సమస్యల లేని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శనివారం ఆయన చందానగర్ డివిజన్‌లో రూ. 3.06 కోట్లతో పలు కాలనీల్లో అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ మంజులారఘునాథరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం విప్ గాంధీ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

కార్యక్రమాల్లో జలమండలి జీఎం రాజశేఖర్, కార్పొరేటర్ వి. జగదీశ్వర్‌గౌడ్, డీజీఎం నాగప్రియ, మేనేజర్లు సుబ్రమణ్యం, పూర్ణేశ్వరి, డివిజన్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

### కొండాపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కొండాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్‌తో కలిసి శనివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విప్ గాంధీ మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధిలో రాజీపడకుండా ముందుకు సాగుతున్నామన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.